ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 12.03.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆత్మ నిర్భరత లేకుండా వికసిత భారత్ సాధ్యం కాదని ప్రధానమంత్రి రాజస్తాన్ లోని పోఖరన్ లో జరిగిన భారత శక్తి రక్షణ ప్రదర్శన సందర్భంగా చెప్పారు.
2. భారతీయ రైల్వే ఇంతకు ముందు రాజకీయ స్వార్థానికి బలయ్యేదని , తమ ప్రభుత్వం గత పదేళ్లలో భారీ మార్పు తీసుకొచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. బిజేపి మాత్రమే తెలంగాణ ఆత్మ గౌరవ పరిరక్షణ చేయగలదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
4. బర్మింగ్ హామ్ లో జరుగుతున్న ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలో పివి సింధు మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కి చేరుకున్నారు.

**PM**

త్రివిధ దళాల దేశీయ రక్షణ సామర్థ్యాలకు సంబంధించిన భారత శక్తి ప్రదర్శనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు తిలకించారు . రాజస్థాన్లోని పోకరణలో జరిగిన ఈ ప్రదర్శనలో దేశీయ ఆయుధ వ్యవస్థలను వేదికలను ప్రదర్శించారు . మన దేశ సైనిక పటిమ ఈ ప్రదర్శన ద్వారా ప్రస్ఫుటమైంది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆకాశంలో విమానాల హోరు భూమి పైన కనిపించిన భారత శక్తి విన్యాసం ద్వారా నూతన భారతావని తన కళ్ళ ముందు సాక్షాత్కారమైందని అన్నారు . అభివృద్ధి చెందిన దేశం కావాలంటే ఇతరులపై ఆధారం తగ్గించుకోవాలని అందువల్ల వంటనూనెల దగ్గర నుంచి ఆధునిక యుద్ధ విమానాల వరకు ప్రతి రంగంలోనూ ఆత్మ నిర్భరత కోసం స్వావలంబన కోసం భారత్ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రక్షణ రంగంలో స్వావలం మన వల్ల భారత సైనిక దళాల్లో ఆత్మవిశ్వాసం

పెరుగుతుందని ఆయన చెప్పారు . గత పదేళ్ళలో కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగాల్లో స్వావలమ్మన కోసం అనే కీలకమైన చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు . భారత కంపెనీల నుంచి వందలాది సైనిక వ్యవస్థలను పరికరాలను సామగ్రిని కొనుగోలు చేస్తున్నామని పదేళ్లలో ఆరు లక్షల కోట్ల రూపాయలు ఖర్చయ్యే రక్షణ సామాగ్రిని దేశీయ కంపెనీ ల నుంచి కొనుగోలు చేశామనీ ప్రధానమంత్రి చెప్పారు. దేశంలో రక్షణ ఉత్పత్తి రెట్టింపుపై దాదాపు లక్ష కోట్ల రూపాయలకు చేరుకుందని కూడా ఆయన చెప్పారు.

NSD

**PM GUJARAT:**

దేశ వ్యాప్తంగా 85 వేల కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు అహ్మదాబాద్ నుంచి వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు. సికింద్రాబాద్ – విశాఖపట్న మధ్య రెండవ వందే భారత్ తో సహా 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. వీటితో దేశంలో నడుస్తున్న సెమీ హై స్పీడ్ రైళ్ల సంఖ్య 50కి పెరిగింది. ప్రస్తుతం 24 రాష్ట్రాల్లో రైల్వే శాఖ 41 వందే భారత్ రైళ్లను నడుపుతున్నది. ప్రధానమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైల్వేల అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వ ప్రాధాన్యాంశమని తెలిపారు. భారతీయ రైల్వే ఇంతకు ముందు రాజకీయ స్వార్ధానికి బలయ్యేదని, తమ ప్రభుత్వం గత పదేళ్లలో భారీ మార్పు తీసుకొచ్చిందని మోదీ వివరించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ స్టేషన్ నుంచి కొత్త వందే భారత్ రైలును ప్రారంభించారు. తెలంగాణలో రైలు అనుసంధానత , ప్రయాణికుల సౌకర్యాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా అన్నారు.

## NSD

**LB STADIUMLEAD:** ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా బిజెపి మాత్రమే పేదలు , రైతులు, యువత, మహిళల ప్రయోజనాలను పరిరక్షిస్తుందని కేంద్ర హోం మంత్రి , బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో బిజెపి విజయోత్సవ ర్యాలీ నిర్వహించే వరకు విశ్రమించవద్దని ఆయన కార్యకర్తలను కోరారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ సాయంత్రం జరిగిన విజయ సంకల్ప సమ్మేళనంలో పాల్గొని బిజెపి బూతు స్థాయి కమిటీ

అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయలకు పాల్పడుతుండగా బిజెపి మాత్రం తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పరిరక్షణకు పాడుపడుతుందని అమిత్ షా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 12 లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడలేదని చెప్పగలరా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పౌరసత్వ సవరణ చట్టం వల్ల పాకిస్తాన్ , ఆఫ్ఘనిస్తాన్ , బంగ్లాదేశ్ కి చెందిన శరణార్థులకు పౌరసత్వం లభిస్తుంది . కానీ భారత్లో నివసించే ఏ ఒక్కరి పౌరసత్వాన్ని అది ప్రభావితం చేయదని వారికి ఎటువంటి నష్టం నష్టం కానీ హాని కానీ కలగవని అమిత్ షా చెప్పారు . రాష్ట్ర శాఖ అధ్యక్షుడు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మూడవ విడత నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని తిరిగి నెలకొల్పేందుకు రాష్ట్రం నుంచి అత్యధిక స్థానాలు కట్టబెట్టేందుకు అన్ని విధాలా కృషి చేయాలని పోలింగ్ కేంద్ర స్థాయి అధ్యక్షులను కోరారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు.

NSD/DESK

GADKARI:

అరుణాచల్ ప్రదేశ్ లో 265 కిలోమీటర్లు పొడవైన జాతీయ రహదారి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 6,621 కోట్ల రూపాయలు మంజూరు చేసింది సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేస్తూ రోడ్డు రవాణా హైవేల మంత్రి నితిన్ గడ్కారి ఈ జాతీయ రహదారుల అభివృద్ధి వల్ల సరిహద్దు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు.

NSD

**CLIMATE:**

రాష్ట్రంలో చేపట్టే వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై పర్యావరణ ప్రభావాలను ముందుగానే అంచనా వేసే లక్ష్యంతో కేంద్ర పర్యావరణ , అటవీ, వాతావరణ మార్పు శాఖ రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా ప్రాదికార సంస్థను ఏర్పాటు చేసింది. 1986 పర్యావరణ పరిరక్షణ చట్టానికి

అనుగుణంగా ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా ఏర్పాటైన ఈ సంస్థకు డాక్టర్ గౌరవరం సబిత అధ్యక్షురాలిగా, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి స్వర్గం శ్రీనివాస్ సభ్యులుగా, రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

**JAI SHANKAR:**

మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్ ఈరోజు బెలరూస్ విదేశాంగ మంత్రి సెగెఇ అలేనిక్ ని న్యూఢిల్లీలో కలుసుకున్నారు . బెలోరోస్ విదేశాంగ మంత్రి మన దేశంలో మూడు రోజులపాటు పర్యటిస్తున్నారు. సామాజిక మాధ్యమంలో ఈ విషయం తెలియజేస్తూ డాక్టర్ జయశంకర్ ఇద్దరు రెండు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక ఆర్థిక రాజకీయ వాణిజ్య సంబంధాలను సమీక్షించారని చెప్పారు.

**NSD**
**EVE. PRESIDENT- NATIONAL DAY CELEBRATION (with VC)**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు మారిషస్ జాతీయ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మారిషస్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ సింగ్ రూపన్ ప్రధానమంత్రి ప్రవీణ్ కుమార్ జగనాథ్ ఇతర ప్రముఖులు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది మురము సమక్షంలో జాతీయ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో దేశభక్తితో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మారిషత్ లో ఉన్న బహుళ సంస్కృతిని ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రదర్శించారు . మారిషర్స్ సైనిక పటిమను సాంస్కృతిక వారసత్వాన్ని ఇతర విజయాలను శకటాల ద్వారా ప్రదర్శనలో చూపించారు . భారత నౌకాదళ హెలికాప్టర్లు కూడా ఫ్లై పాస్ట్ లో పాల్గొనగా భారత నోకాతల బృందం మారిష నౌకాదడంతో కలిసి కవాతులో పాల్గొంది. 1968 లో మార్చ్ 12వ తేదీన బ్రిటిష్ పతాకాన్ని కిందకు దించి మారిషస్ పతాకాన్ని ఆవిష్కరించారు.

-

Mauritius పర్యటనలో రెండో రోజున రాష్ట్రపతికి  University of Mauritius Degree of Doctor of Civil Law ప్రదానం చేశారు.

NSD

**BADMINTON:**

బర్మింగ్ హామ్ లో జరుగుతున్న ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలో పివి సింధు మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్ ఫైనల్స్ కి చేరుకున్నారు.  జర్మనీకి చెందిన ప్రత్యర్థి గాయం కారణంగా విరమించుకోడంతో సింధు కి వాక్ ఓవర్ లభించింది.

NSD

**WPL:**

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో ఇంకొద్ది సేపట్లో ఢిల్లీ లో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ ౭౩౦ కి ప్రారంభమౌతుంది.

NSD

**PRIME MINISTER**

Prime Minister Narendra Modi today witnessed "Bharat Shakti"- a synergised demonstration of indigenous defence capabilities in the form of a Tri-Services Live Fire and Manoeuvre Exercise at Pokhran in Rajasthan. During the exercise an array of indigenous weapon systems and platforms were displayed as a demonstration of the prowess of the country.

Speaking on the occasion, the Prime Minister said, roar of aircraft mid-air and valour displayed on ground during Bharat Shakti exercise is the call of a 'new India'. He said, Pokhran is witness to the trinity of India's self-reliance, belief and self-pride. Mr Modi said that the vision of a developed India is not possible without a self-reliant India. He said, if India wants to become developed, then it needs to reduce dependence on others. He said, therefore, today the country is focusing on self-reliance in every sector from edible oils to modern fighter aircraft. He said, a self-reliant India in the defence sector is a guarantee of self-confidence in the

Indian armed forces.

Mr. Modi said in the last ten years, the Central Government has taken many big steps to make the country self-reliant in the defense sector. He said that hundreds of military equipment are being purchased from Indian companies. In the last ten years, defense equipment worth about 6 lakh crore rupees was purchased from indigenous companies. The Prime Minister said, the country's defence production has more than doubled, reaching nearly 1 lakh crore rupees.

**PM GUJARAT**

Earlier in the day, Prime Minister Modi dedicated to the nation and laid the foundation stone of various developmental projects worth over one lakh six thousand crore rupees spread across the country from Ahmedabad in Gujarat. The development projects unveiled today encompass multiple sectors including railway infrastructure, connectivity and petrochemicals. Mr Modi also flagged off 10 new Vande Bharat trains.

**GADKARI:**

Road, Transport and Highways Minister Nitin Gadkari has sanctioned over six thousand 621 crore rupees for construction of more than 265 kilometer National Highway in Arunachal Pradesh. In a social media post, Mr Gadkari said, the development of these highway stretches will enhance connectivity to border areas and foster socio-economic growth in the region.